క్లుప్తంగా

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సందర్శన



మహిళా శక్తి క్యాంటీన్లను పరిశీలిస్తున్న స్టేట్ మిషన్ కో ఆర్డినేటర్ ప్రసన్నకుమార్

భువనగిరిటౌన్ : ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్టేట్ మిషన్ కో ఆర్డినేటర్ ప్రసన్న కుమార్ సోమవారం భువనగిరి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి తో కలిసి పర్యటించారు. యూనిట్ నిర్వహణ, వ్యాపారం తదితర వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆర్పీలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్, అర్బన్ పీడీ రమేష్ బాబు, మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

రామన్నపేట : రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌కోర్టు జడ్జీగా ఎస్.శిరీష సోమవారం బాధ్యతలను స్వీకరించారు. బార్ అసోసియేషన్ సభ్యులు ఆమెకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్, కార్యదర్శి కేమ రామదాసు, సీనియర్ న్యాయవాదులు కాంపాటి యాదగిరి, దూశర్ల నరేందర్‌రావు, జినుకల ప్రభాకర్, లింగయ్య, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, శ్రవన్‌కుమార్, డేవిడ్, జగతయ్య, శ్రీశైలం, బాలరాజు, దినేష్, స్వామి, రమేష్, అజీజ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

రామన్నపేట : విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని ప్రిన్సిపాల్ బుంగ సంజీవ అన్నార. సోమవారం రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసూనాదేవి, నిర్మల, రాజేశ్వరి, కవిత, ఉమారాణి, కరుణ, నాగమణి,పున్నారావు, వెంకట్‌రెడ్డి, మందడి వెంకట్‌రెడ్డి, కిరణ్, నరసింహారావు, అశోక్, శ్రీకాంత్, నగేష్, పరశురాం, శ్రవన్, సుధాకర్‌రెడ్డి, ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమకు అనుమతి ఇవ్వొద్దని రాస్తారోకో

రామన్నపేట : సిమెంట్ పరిశ్రమకు అనుమతి ఇవ్వొద్దని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ డిమాండ్ చేశారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను నిరసిస్తూ సోమవారం మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, బీసీయువజనసంఘం జిల్లాకన్వీనర్ మహాలింగంయాదవ్, నాయకులు మాదం లింగస్వామి, అశోక్, నకిరేకంటి నరేందర్, బర్ల దిలీప్, మేడి మల్లేశం, మహేష్, మంజుల, రమాదేవి, ఉదయశ్రీ, విష్ణు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిష్టాఫర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జేరుపోతుల కరుణాకర్,ఈతాప మల్లేశం, ఎదురుగట్ల రాములు, గంగాదారి సత్తయ్య, లక్ష్మయ్య, మంటి లింగయ్య, మంటి శంకర్, జోగు యాదయ్య, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

భువనగిరిటౌన్ : ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య , శంకరమ్మ , తేజ , లక్ష్మి , చంద్ర కళ , వసంత ,మల్లేష్ , బలా మణి పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలి

మోత్కూరు : మోత్కూరు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక హైస్కూల్ చౌరస్తా వద్ద ప్లకార్డుల ప్రదర్శనతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కొమ్ము రాములు, సరబోజు రవీంద్రాచారి, యాదయ్య, ప్రతాప్‌రెడ్డి, నర్సయ్య, యాదయ్య, నర్సింహ, పురుగుల శ్రీను, రామస్వామి, కనకయ్య పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించాలని ధర్నా

మోటకొండూరు : డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ప్రహరీ నిర్మించాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బోలగాని జయరాములు అన్నారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నాయకులు నాగరాజు, శ్రీనివాస్, సదర్శన్, సంతోష్‌కుమార్, లావణ్య, వెంకటేశ్, పారిజాత పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

- పలు మండలాల్లో నేటికీ ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- కొన్నిచోట్ల ప్రారంభించినా మొదలుకాని కాంటాలు
- కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం
- ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్న అన్నదాతలు

రామన్నపేట/గుండాల/ మోటకొండూర్ : ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదు. 'గ్రామానికో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తం. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేస్తం' అని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా భువనగిరి జిల్లాలోని పలు మండలాల్లో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. మరికొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కొనుగోళ్లను మొదలు పెట్టలేదు. దీంతో ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

రామన్నపేటలో కొనుగోళ్లు అంతంత మాత్రమే..

రామన్నపేట మండలంలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 30,105 ఎకరాల్లో వరిని సాగు చేశారు. సుమారు ఏడు లక్షల క్వింటాళ్ల దిగుమతి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అయితే మండల వ్యాపంగా 27 కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 17, ఐకేపీ ఆధ్వర్యంలో 7, ఎఫ్‌పీఓ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఒక్కొక్కటి చొప్పున ధాన్యం కొనుగోలు



రామన్నపేట వ్యవసాయ మార్కెట్‌లో పేరుకుపోయిన ధాన్యం రాశులు

కేంద్రాలను ఏర్పాటు చేశారు. లక్ష్మాపురం, రామన్నపేట, కక్కిరేణి గ్రామాల్లో సన్నధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. అయితే ఆయా ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లు అంతంత మాత్రం గానే సాగుతున్నాయి. ఒక్కో కేంద్రంలో వందకుపైగా ధాన్యపురాశులు పేరుకుపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కొంతమేర ధాన్యం తడిసింది. రాశులకింది నీరు చేరి మొలక వచ్చింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు మిల్లులను కేటాయించకకపోవడం తోనే కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని తెలుస్తోంది. ఇటీవల వెల్లంకిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నాలుగులారీల ధాన్యంను కొనుగోలు చేసి భువనగిరి వ్యవసాయ మార్కెట్ గోదాంకు పంపగా నేటికి దిగుమతి చేసుకోకపోవడం గమనార్హం.

గుండాల మండలంలో..

గుండాల మండలంలో గత సీజన్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 10, , ఐకేపీ ఆధ్వర్యంలో 7కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ ప్రస్తుత సీజన్‌లో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ లేదు. దీంతో రైతులు ప్రైవేటు



మోటకొండూర్ : ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్న రైతులు

వ్యాపారులను ఆశ్రయించి క్వింటా ధాన్యాన్ని రూ.1850 - రూ.1900కే అమ్ముకుని నష్టపోతున్నారు. కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మోటకొండూర్ మండలంలో..

మోటకొండూర్ మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే ఇప్పటివరకు చాలా గ్రామాల్లో కొ నుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. మండలంలో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో మాటూర్, చందేపల్లి, పీఏసీఎస్ కేంద్రాలు మోటకొండూర్, అమ్మనబోలు, నాంచారిపేట, ముత్తిరెడ్డిగూడెం, చాడ, తేర్యాల, ఐకేపీ మేడికుంటపల్లి, కాటేపల్లి, చామాపూర్, కొండాపూర్, కదిరేణిగూడెం, దిలావర్‌పూర్, ఇక్కుర్తి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కాగా కొన్ని గ్రామాల్లో మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్నారు. అధికారులు స్ప ందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



పదిహేను ఎకరాలలో వరిసాగు చేశాను. సు మారు 1000బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. దసరా పండుగ తర్వాత వరికోసి ధాన్యాన్ని రామన్నపేట మార్కెట్‌లోని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాను. నిర్వాహకుల సూచన మేరకు తాలు, చెత్తను తొలగించేందుకు జేసీబీ, గాలిమర సహాయంతో తూర్పార పడుతున్నాం. రెండు మూడు రోజుల్లో కాంటా వేస్తామని చెబుతున్నారు.

– బండ దామోదర్‌రెడ్డి,రైతు, జనంపల్లి, రామన్నపేట మండలం

క్వింటా రూ.2వేలకే విక్రయించా



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించాను. క్వింటా రూ.2 వేల చొప్పున కొనుగోలు చేసి తరుగు పేరు మీద రెండు కేజీలు, నూటికి రూ.2 చొప్పున కమిషన్, ఆర్తి, హమాలీ తీసి వేస్తున్నారు. పది రోజుల తరువాత డబ్బులు ఇస్తామన్నారు.

– బూష శ్రీను, రైతు, మాసాన్‌పల్లి, గుండాల మండలం

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



నాకున్న 7 ఎకరాల్లో వరి పంటను సాగు చేశాను. 5 ఎకరాలు గత 15 రోజుల క్రితం కోయగా 150 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. ప్రైవేటు వ్యాపారికి విక్రయించా క్వింటాల్‌కు 2060 చొప్పున తరుగు 2శాతం తీసేసి డబ్బులు ఇచ్చారు. ఇంకా 2 ఎకరాలు సన్న బియ్యం పెట్టగా కోస్తున్నాను. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందలేక నష్టపోయాను.

– సుదగాని శ్రీనివాస్ గౌడ్ రైతు, కాటేపల్లి, మోటకొండూర్ మండలం

సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుండాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పదవీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సోమవారం మండలంలోని సురేంద్రపురి వాసవి సత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బెజిగం సంతోష్ కుమార్, కోశాధికారిగా నోముల నవీన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గౌరిశెట్టి అశోక్, యువజన సంఘం అధ్యక్షుడిగా పోకల రాము, మహిళా విభాగం అధ్యక్షురాలిగా చికటిమల్ల వీణ, సేవాదళ్ అధ్యక్షులుగా పాలకుర్తి వేణుమాధవ్, జిల్లా రాయకీయ కమిటి అధ్యక్షులుగా తడక వెంకటేశ్, ఆధ్యాత్మిక కమిటి అధ్యక్షులుగా బిజ్జాల ఈశ్వర్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అమరవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇరుకుల రామకష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల శారద, కాచం సుష్మ, అగిరి వెంకటేశ్, మార్త వెంకటేశ్, ఐత రాములు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి అమిత్‌రెడ్డి ఆర్థికసాయం

సాక్షి ఎఫెక్ట్..



సానియాకు ఆర్థికసాయం అందజేస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

రామన్నపేట: ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించి ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ఎండీ సాని యాకు రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సోమవారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. సానియా గురించి ఈ నెల 27న సాక్షి దినపత్రికలో ప్రచురితమైన »పేదింట మెరిసిన విద్యా కుసుమం« కథనానికి అమిత్‌రెడ్డి స్పందించి గ్రామపెద్దల ద్వారా సానియా, ఆమె తండ్రి జహంగీర్‌ను హైదరాబాద్‌లోని తన నివాస గృహానికి పిలిపించి ఆర్థిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. సానియా చదువుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట గ్రామానికి చెందిన కాల్వ శ్రవణ్‌కుమార్ ఉన్నారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వాన్ని బద్నాం చేసే తప్పుడు ప్రచారాలను మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర విజయవంతం కావడంతో బీఆర్‌ఎస్ నాయకులు ఓర్వలేక ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, అంజయ్య, శ్రీశైలం, ఈదయ్య, వెంకటేశం, శ్రీనివాస్, సంతోష్‌యాదవ్, ప్రభాకర్, యాదయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

భువనగిరి : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన–పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో గెలుపొందిన వారికి సోమవారం బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్‌రెడ్డి, క్రాంతి, మంగు నర్సింహరావు, జితేందర్‌రెడ్డి, రెడ్డి, మధుసూదన్, రాజేష్, ప్రశాంతి, యాదయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

తై బజార్ వేలం వాయిదా

భువనగిరిటౌన్ : మున్సిపల్ తై బజార్ వేలం వాయిదా వేశామని మరోసారి వే లానికి నోటిఫికేషన్ వేయనున్నట్లు మున్సిపల్ అధికారులు సోమవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం మున్సిపాలిటీ కార్యాలయంలో తై బజార్ వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో పాల్గొనేందుకు ముగ్గురు దరఖాస్తు చేసుకున్నారు. నిర్ణయించిన మేరకు వేలం ధర రాకపోవడంతో తై బజార్ వేలానికి మరో సారి నోటిఫికేషన్ వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలని వినతి



బొమ్మలరామారం : తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

బొమ్మలరామారం : పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నివాస్ అన్నారు. సోమవారం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీని వాస్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, వెంకటేశం, వెంకటేష్, నర్సింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ షఫీయొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర క్రీడా కోకన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా ఉపాధ్యక్షుడు సీనారెడ్డి కోరారు. సోమవారం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ లాల్‌బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు వనం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిచాలని టీపీయూఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ దామోదర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు నెమిల భరత్ కుమార్, మాలోతు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

మోత్కూరు : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అన్నారు. బీజేపీ మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, ముత్తినేని తిరుమలేష్, పల్లపు సాయి, ఎడ్ల రాము, సజ్జనం మనోహర్, అన్నెపు సత్యనారాయణ, సందీప్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో సోమవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



చౌటుప్పల్ : సభ్యత్వాలను అందజేస్తున్న బీజేపీ జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి

బీజేపీ జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేసి ప్రజలను మోసం చేస్తుందన్నారు. తమకు గిట్టుబాటు అయ్యే పనులకు ప్రాధాన్యత ఇస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమాన్ని గాలికివదిలేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలె నాగరాజు, మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నాయకులు తోకల సాయికుమార్, చీకూరి సాయిరాం, చిలువేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంను ఢీకొట్టిన గూడ్స్ వాహనం

చౌటుప్పల్ రూరల్: డీసీఎంను గూడ్స్ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ స్టేజీ వద్ద విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న డీసీఎంను ఎల్లగిరి గ్రామ స్టేజీ వద్ద వెనుక నుంచి గూడ్స్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. గూడ్స్ వాహనం ముందు భాగం ధ్వంసమైంది. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ మన్మథకుమార్ తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించాలి

చౌటుప్పల్ రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గ్రామశాఖ అధ్యక్షుడు సాగర్, దోనూరి శ్రావణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామానికి చెందిన వల్లందాసు యాదయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన కుమారుడు వల్లందాస్ నరేష్ స్నేహితులు రూ.19వేల ఆర్థికసాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన పేలపూడి చౌదరి బ్రదర్స్ 50కిలోల బియ్యం, వంట సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పేలపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన మజ్జిగ యాదయ్య ఇటీవల మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పరామర్శించారు. అనంతరం రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, భాస్కర్, ఎద్దు వెంకన్న, కనకయ్య, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వెంకంబావి తండాకు చెందిన పానుగోతు గోవర్ధన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గుత్తా వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మదర్ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సహకారంతో సోమవారం ట్రస్ట్ సభ్యులు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వనమా వెంకటేశ్వర్లు, లింగస్వామి, చిలివేరు రమేష్, బర్ల వెంకటేష్, రాములు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

భువనగిరి :రైతులు పండించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని హుస్నాబాద్‌లో భువనగిరి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీధర్, ఆడిట్ అధికారి ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామంలో మోత్కూరు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ ధీటి సంధ్యారాణి, మార్కెటింగ్ ఆఫీసర్ శ్యామ్‌కుమార్, మాజీ సర్పంచ్ లెంకలపల్లి భిక్షపతి, సంఘం సీఈవో కె.వరలక్ష్మి, శంకర్, నర్సయ్య, గోపమ్మ, శివ లింగయ్య, బండ లింగయ్య, ఈదయ్య, కల్పన పాల్గొన్నారు.

అడ్డగూడూరు : కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర దక్కుతుందని సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెల్దేవి, కంచనపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, డైరెక్టర్లు పోగుల నర్సిరెడ్డి, వీరస్వామి, ఏట పాండురంగా చారి, సీఈఓ వెంకటేశ్వర్లు, లింగయ్య యాదవ్ బాలెంల సైదులు పాల్గొన్నారు.



భువనగిరి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి

రాజాపేట : మండలంలోని ఆయా గ్రామాల్లో పీఏసీఎస్ రేణికుంట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిలివేరు బాలరాజు గౌడ్, విఠల్ నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, ఏట పద్మజ, కాంగ్రెస్ నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, రాంజీ నాయక్, నరేష్, బాలనర్సయ్య పాల్గొన్నారు.



మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, డైరెక్టర్ పాండురగం, జహంగీర్, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, ఏపీఎం సత్యనారాయణ, ఎంపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సిమెంట్ బెంచీలు బహూకరణ

అడ్డగూడూరు : మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, డాక్టర్ పద్మజా ఆధ్వర్యం సోమవారం సిమెంట్ బెంచీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం జ్ఞాన ప్రకాష్, రెడ్డి, కరిపే నర్సింగ్ రావు, కూచిపట్ల సత్యనారాయణరెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలపై పోలీసుల దాడులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో బెల్టు దుకాణాలపై సోమవారం పోలీసులు దాడులు చేశారు. గ్రామంలోని జోగు స్వామి ఇంట్లో అక్రమంగా నిల్వ సుమారు రూ.10వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన బాలుర ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న కార్తీక్ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ చంద రమేష్ సోమవారం తెలిపారు. అండర్ 14 బాలుర వాలీబాల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచి 68వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. అండర్ 17 విభాగంలో ఇప్ప లోకేష్, రెడ్డబోయిన సాహితి, అండర్ 14 విభాగంలో కార్తీకులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రచారం

రామన్నపేట : నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్ అన్నారు. సోమవారం పలు పాఠశాలలు, కళాశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, కుమారస్వామి, మట్టారెడ్డి, త్రివేణి పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేశారని ఒకరిపై ఒకరు ఫిర్యాదు

చౌటుప్పల్: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై ఇటీవల స్థానిక సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, అనుచిత వ్యాఖ్యలు చేశాడని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుర్కంటి వెంకట్‌రెడ్డి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనతో పాటు తన కుటుంబ సభ్యులను పరుష పదజాలంతో దుర్భాషలాడిన సుర్కంటి వెంకట్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి సైతం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సోమవారం ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యాదగిరి పేర్కొన్నారు.

గాంధీ విగ్రహం ధ్వంసం

అడ్డగూడూరు : మండలపరిధిలోని డీ రేపాక గ్రామంలో గుర్తు తెలియని దుండగులు గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు , కృషియూత్ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి గ్రామంలో గల మహాత్మాగాంధీ విగ్రహంపై గుర్తు తెలియని దుండగులు దాడిచేసి గాంధీ విగ్రహం తలను, చేతిలోని కర్రను ధ్వంసం చేసినట్లు తెలిపారు.

మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి

యాదగిరిగుట్ట: గత ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కళాశాలను మండలంలోని మల్లాపురం గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం కలెక్టర్ హనుమంతు కే జెండగేను కలిసి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఒగ్గు మల్లేష్, కర్రె చంద్రశేఖర్, మోటే శేఖర్, గవ్వల రాజశేఖర్, గోపి వంశీ, దుద్దురు శ్రీశైలం, ఓరుగంటి శ్రీధర్, బర్ల పరుశరాములు తదితరులున్నారు.

కళాశాల ప్రిన్సిపల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఆలేరురూరల్ : స్పెషల్ ఫీజు పేరుతో విద్యార్థుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్న ఆలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారామ్‌పై చర్యలు తీసుకోవాలని కోరతూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, నరేష్, విప్లవ్, గణేష్ పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా సత్యనారాయణ

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో సీపీఎం 6వ మహా సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శిగా పోతరబోయిన సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జహంగీర్, రాజు, అంజయ్య, బాలయ్య, ఖలీల్, భిక్షం, ఎం.సోమయ్య, లింగయ్య పాల్గొన్నారు.

జాతీయ చెస్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న నారాయణపురం వాసి



చెస్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న సూరపల్లి స్పందన, తదితరులు

సంస్థాన్ నారాయణపురం: ఒమన్ దేశంలోని ఇండియన్ స్కూల్ సోహార్‌లో విద్యనభ్యసిస్తున్న సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సూరపల్లి స్పందన పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో నిర్వహించిన »సీబీఎస్ఈ జాతీయ చెస్ చాపియన్‌సిప్-2024«లో పాల్గొంది. స్పందన తల్లిదండ్రులు సూరపల్లి ధనుంజయ్, చందన ఒమన్ దేశంలో ఉపాధి పొందుతూ అక్కడే సోహార్ పట్టణంలో నివసిస్తున్నారు. స్పందన అక్కడి ఇండియన్ స్కూల్ సోహార్‌లో 11వ తరగతి చదువుతోంది. ఈ ఏడాది క్లస్టర్ స్థాయి చాంపియన్‌షిప్ పోటీలు ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగగా.. అందులో స్పందన పాల్గొని జాతీయ చెస్ చాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జలంధర్‌లో జరిగిన చాంపియన్‌షిప్‌లో స్పందనతో పాటు ఇండియన్ స్కూల్ సోహార్‌కు చెందిన తమిజ్ తలవం రామర్, ఐశ్వర్య సాజి, హర్షిని గుడ్డేటి, ఉపాధ్యాయురాలు రాధాబిషట్ పాల్గొన్నారు.

యోగా పోటీల్లో సంధ్య ప్రతిభ

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లోని ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ శిక్షకురాలు కొయ్యడ సంధ్య పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు యోగాచార్య రవికిషోర్, జనరల్ సెక్రటరీ సత్తిరెడ్డిలు కొయ్యడ సంధ్యకు గోల్డ్ మెడల్, ప్రసంసపత్రం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సిద్దిరాములు లు ఉన్నారు.